VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 79 | విజయవాడ 25-6-74 మంగళవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	విజయవాడ/పోస్టుద్వారా	
నెలకు	రు. 6-40	రు. 6-60
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

జమ్మూ - శ్రీనగర్ ట్రాఫిక్ బంద్

శ్రీనగర్, జూన్ 24

జమ్మూ-కాశ్మీరులో నిన్న ఉదయం నుండి ఏకధాటిగా వర్షం కురిసి కొండ చరియలు కూలి పడటంతో జమ్మూ - శ్రీనగర్ జాతీయ రహదారి మధ్య నేడు ట్రాఫిక్ బంద్ అయింది.

ధరలను అదుపులో పెట్టకపోతే మరింత తీవ్ర సంక్షోభం

శాసనసభలో బడ్జెట్ చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 24

ప్రభుత్వం ఆహార పదార్థాలు, ఇతర అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టకపోతే, ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం పెరిగిపోయి బడ్జెట్ లోటు కూడ విపరీతంగా పెరుగుతుందని నేటి శాసనసభలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ హెచ్చరించారు.

ధరలు పెరుగుదలకు దారితీస్తున్న ప్రభుత్వ విధానాలను, ప్రభుత్వమే ధరలు పెంచడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

కేంద్రం నుండి రు. 300 కోట్లను పట్టుదలతో ప్రత్యేక సహాయంగా రాబట్టుకోవడానికి గట్టిగా ప్రయత్నించాలని శ్రీకృష్ణ కోరారు.

కేంద్రంతో చర్చల్లో రు 300 కోట్లమేరకు సహాయం వస్తుందన్న అభిప్రాయం కలిగిందని, ఆతర్వాత అది రు. 100 కోట్లకు, ఇప్పుడు రు. 90 కోట్లకు దిగింది అన్నారు.

రాష్ట్రానికి ఇదివరకు ప్రణాళికలో జరిగిన అన్యాయానికి బదులుగా యీ ప్రత్యేక సహాయాన్ని కోరుతున్నామన్నారు.

కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయం యిన్నటివరకు ఏమీ చేయలేదని విమర్శించారు.

రావు మాట్లాడుతూ ధరల పెరుగుదలపై ఆందోళన ప్రకటించారు.

పెట్టుబడిదారీ విధాన దుష్ఫలితం

ధరలు పెరగడం పెట్టుబడిదారీ విధానం ఫలితం. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం వున్న దేశాలలోనే ధరలు పెరిగి పోతున్నవి. సోషలిస్టు దేశాల్లో అదుపులో వున్నాయి. కాని మన ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానంతోను ఆ దేశాలతోను బ్రహ్మముడి వేసుకొన్నందున ఆ దుష్ఫలితాలకు మన దేశంకూడా లోనుకావలసివచ్చిందని శ్రీకృష్ణ తమ ప్రసంగంలో అన్నారు.

ఇప్పుడు యింకా పెట్టుబడిదారీ దేశాలకు దేశంలోని గుత్త పెట్టుబడిదారులకు రాయితీ లివ్వడం పరిశ్రమలలో వాటాలివ్వడం చాల ప్రమాదకరమని దేశం మరింత అధ్వాన్నంగా మారిపోవడానికి దారితీస్తుందని హెచ్చరించారు.

దేశంలోను, రాష్ట్రంలోనుకూడ అభివృద్ధి పథకాలకన్న అభివృద్ధియేతర పథకాల కోసం హెచ్చుగా ఖర్చు పెడుతున్నారని అభివృద్ధి పథకాలలో కూడ కేటాయించిన డబ్బు ఖర్చు పెట్టకపోవడం, ఖర్చుపెట్టింది హెచ్చు మొత్తంలో దుర్వినియోగం కావడం జరుగుతున్నదని ఆయన వివరంగా సహేతుకంగా విమర్శించారు.

ఇదీ లోకం

అందుగల ఉండులేదను సందేహంబువలదు. ఏమిటది ? చెప్పుకోండి.
లంచగొండితనమా ?
కల్తీయా ?
ధరల పెరుగుదలా ?

త్వరలో ఇరాన్‌కు అణ్వాయుధాలు

పారిస్, జూన్ 24

...ఆ పత్రికా విలేకరి ప్రశ్నించగా "భారతదేశం లాగా కాకుండా ముందు మా ప్రజల గురించి తర్వాత సాంకేతిక విజ్ఞానం గురించీ మాట్లాడుతున్నాం. పరిణామాలు ఊహించడం కష్టమవుతున్నాయి" అని షా అన్నారు.

పార్టీరహితమా ? ప్రజా స్వామ్యరహితమా ?



శాసనసభకు రావలసిన యువ నాయకులను రాకుండా జనసంఘు శాసన సభ్యుల గూండాలతో పట్టి వీధుల్లో పూరేగించారు. —వార్త

మైకా గని కార్మికుల్లో 40 శాతం టి.బి. వ్యాధి

కార్మిక మంత్రి సమాధానం

హైదరాబాదు, జూన్ 24

మైకా గనుల్లో పనిచేసే వారిలో 40 శాతం కార్మికులకు టి బి (సిలికోసిస్) వ్యాధి ఉన్నదని ప్రతిపక్ష నాయకులు శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానంగా కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

టి. బి. వ్యాధి వ్యాపించకుండా నివారించేందుకు మైకాగని కార్మిక సంక్షేమనిధి సంస్థ అన్ని చర్యలూ తీసుకుంటున్నది. కార్మికులను ఎప్పటికప్పుడు వైద్యులు పరీక్ష చేస్తున్నారు అన్నారు.

...మంత్రి శ్రీ వెంకటరావు, రెవెన్యూమంత్రి శ్రీ ...రావు సమర్థించిన అనంతరం శ్రీయుతులు ఓంకార్ (మార్క్సిస్టు) నలా ... సి. వి. కె. రావు (ఇండి), శ్రీమతి ఈశ్వరీబాయి (ఆర్. పి. ఐ) వాకౌట్ చేశారు.

శాసనసభ నుంచి నలుగురు సభ్యుల వాకౌట్

ఆర్. టి. సి. బస్సు ఛార్జీల పెంపుపై నిరసన

హైదరాబాదు, జూన్ 24

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే ఆహార మండలం ప్రతిపాదనకు వ్యతిరేకత

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాద్, జూన్ 24

దక్షిణ రాష్ట్రాలకు ఒకే ఆహారమండలాన్ని ఏర్పాటుచేయటానికి సంబంధించి కేంద్రం చేసిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

ఈ చర్య యింకా ధరల పెరుగుదలకు దారితీస్తుందనే దృష్టితో వ్యతిరేకత తెలిపినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని ఆహార మండలాలను రద్దు చేయలేదని, ప్రభుత్వానికి లెవీ చెల్లించిన మిగిలిన ధాన్యాన్ని ఇతర జిల్లాలకు రవాణా చేయటానికి అనుమతించడం జరుగుతున్నదని ఆయన ప్రకటించారు. చెక్‌పోస్టులను తొలగించినందువల్ల ధరలు తగ్గలేదని, తాను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు.

శ్రీయుతులు మండవ నాగిరెడ్డి, వి. శ్రీకృష్ణ (కమ్యూ), ఎ. శ్రీరాములు (పి.డి.), సి. వి. కె. రావు (ఇం, యస్.), శ్రీనివాసులురెడ్డి తదితరులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

1973-74 ఖరీఫ్ సీజన్‌లో 6,87,757 టన్నుల బియ్యం సేకరణ

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మండవ నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి తరఫున సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ... 1973-74 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 6 87 757 టన్నుల బియ్యం సేకరించబడినవని తెలిపారు.

8,71,728 టన్నులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని తెలుపుతూ లక్ష్యసాధనలో వైఫల్యాలను ఆయన వివరించలేదు.

కర్నూలు వద్ద కాగితం మిల్లు

హైదరాబాద్, జూన్ 24

కర్నూలు సమీపంలో కాగితంఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఒక ప్రైవేట్ సంస్థతో ఒప్పందం చేసుకున్నది.

ప్రాజెక్టును యీ సంవత్సరం ఆఖరులోగా ప్రారంభ మవుతుందని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనమండలిలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కాగితం మిల్లుకు రు. 30 కోట్ల పెట్టుబడి కావలసి వుంటుందన్నారు. ప్రారంభ దశలో మిల్లుకు రోజుకు 100 టన్నులను ఉత్పత్తి చేస్తుంది. 3 వేల మందికి యిందులో ఉపాధి లభిస్తుంది.

మిల్లులో 26 శాతం వాటాలు ప్రభుత్వానికి, ఆర్థిక సంస్థలకు 49 శాతం వాటాలు, మిగిలినవి ప్రయివేట్ సంస్థకు చెంది వుంటాయని అన్నారు.

అంధ్రాయూనివర్సిటీ వ్యవహారాలపై విమర్శ

మద్యంలో కల్తీ నివారణచర్యలు

శాసనసభలో మంత్రి శ్రీలక్ష్మణదాసు వివరణ

హైదరాబాద్, జూన్ 24

మద్యంలో కల్తీలను నివారించేందుకు డీనేచర్ స్పిరిట్ లాంటి పదార్థాల వాడకం ... రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణ ... శాసనసభలో కార్మిక మంత్రి శ్రీ యల్. లక్ష్మణదాస్ పై విషయాన్ని ప్రకటించారు.

బియ్యం ధరలు పెరుగుదల

ధరలు పెరగడంవల్ల సామాన్య మానవుడే ...

భారత్ - ఆఫ్ఘన్ ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 24

భారత-ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య ఆర్థిక, సాంకేతిక రంగాల్లో సహకారానికి సంబంధించిన విస్తృత ప్రాతిపదికపై జరిగిన దీర్ఘకాల ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంలో ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు ... తమ దేశానికి ఆర్థికరంగంలో అవసరమైన సహాయాన్ని భారత దేశం అందచేస్తున్నందుకు కృతజ్ఞత తెలుపుకుంటున్నామని అన్నారు.

ఆఫ్ఘన్ ప్రముఖుని వివరణ

భారత్ ఓటమి

రెండవ క్రికెట్ టెస్ట్‌లో

లండన్, జూన్ 24

రు. 90 కోట్ల ప్రత్యేక సహాయం

హైదరాబాద్, జూన్ 24

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికిగాను ఐదవ ప్రణాళిక కాలంలో కేంద్రం రు. 90 కోట్ల ప్రత్యేక సహాయమిస్తుందని శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రస్తుతమెలిమినా వస్తులు తప్పని పేద ప్రజలు

పాట్నాలో విద్యార్థుల అరెస్టు

(మిగతా 3 వ పేజీలో)

విశాలాంధ్ర

1974 జూన్ 25 మంగళవారం

పాకిస్తాన్ విఫలయత్నం

శాంతి ప్రయోజనాలకు భారతదేశం జరిపిన భూగర్భ అణుశక్తి ప్రయోగాన్ని అణ్వస్త్ర ప్రయోగంగా చిత్రించి, యుద్ధోన్మాదానికి దారితీసేదిగా ముస్లిం రాజ్యాల సభచే ముద్రవేయించడానికి పాకిస్తాన్ జరిపిన యత్నం విఫలమైంది.

భారతదేశానికి ఇరుగుపొరుగునున్న అణ్వస్త్ర రహిత రాజ్యాల భద్రతకు అయిదు అణ్వస్త్ర దేశాలు హామీ యివ్వాలంటూ కౌలాలంపూర్‌లో జరుగుతున్న ముస్లిం రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశంలో పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనను బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, మలేషియా, ఈజిప్టు తదితర దేశాలు నిరాకరించాయి.

భారతదేశ శాంతి విధానాలపై దుష్ప్రచారం చేయడానికి భారత ఉపఖండంలో ఇటీవల ఏర్పడిన సామరస్యపూరిత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పాకిస్తాన్ చేసిన కుత్సితమైన ప్రయత్నానికి బంగ్లాదేశ్ గట్టిగా సమాధానం యిచ్చింది. పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం భారత్ - బంగ్లా - పాకిస్తాన్ త్రైపాక్షిక సమావేశం సృష్టించిన సహృదయ వాతావరణాన్ని దెబ్బతీస్తుందని బంగ్లాదేశ్ హెచ్చరించింది.

తృతీయ ప్రపంచానికి చెందిన వర్ధమాన దేశాల విభాగంలో ముస్లిం రాజ్యాలు కూడా అభివృద్ధి చెందడానికి అనువైన చర్యలు బదులు ముస్లిం రాజ్యాల సభా వేదికను తన సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకో జూస్తున్నదని పాకిస్తాన్ ధోరణిబట్టి విదితమవుతూంది. పాకిస్తాన్ విచ్ఛిన్నకర ధోరణి లిబియా వంటి ఏ ఒకటి రెండు రాజ్యాలలో తప్ప అత్యధిక సంఖ్యాక ముస్లిమ్ రాజ్యాలు హర్షించకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

భారతదేశం భూగర్భంలో జరిపిన అణుశక్తి పరీక్ష గురించి ఇంతగగ్గోలు చేస్తున్న పాకిస్తాన్ వాతావరణంలో చైనా, ఫ్రాన్సులు జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షల గురించి కిమ్మనకుండా వూరుకోవడం పాకిస్తాన్ అనుసరించే పాక్షిక రాజకీయ విధానానికి మచ్చుతునకగా మిగిలిన ముస్లిం రాజ్యాలు అర్థం చేసుకోలేవను కోవడం కేవలం భుట్టో భ్రమ.

ఉపఖండంలో ఏదో విధంగా ఉద్రిక్తతను కొనసాగించాలన్న చైనా నాయకుల, అమెరికా సామ్రాజ్యవాదుల దుష్ట సలహాలను పాకిస్తాన్ అనుసరిస్తూంది. అందుకు లోగడ అనేక రంటి పాఠాలను చూస్తూనూ వచ్చింది. ఇప్పుడు భారతదేశం జరిపిన అణు పరీక్షను కొత్తసాకుగా తీసుకుంది.

పాకిస్తాన్ కూడా అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకుంటే తనకు ఎట్టి అభ్యంతరం లేదని భారతదేశం స్పష్టం చేస్తున్న పరిస్థితుల్లో పాకిస్తాన్ వాదనకు ఇక ఎట్టి పస ఉండదు, ఉండబోదు.

యువజన రాజకీయ పాఠశాల

ఈ సంవత్సరం మే 28 నుండి జూన్ 1వ తేదీ వరకు కృష్ణా జిల్లా, నందిగామ తాలూకాలోని పెనుగంచిప్రోలులో "కా॥ ... స్మారక హాలు"లో నడిచిన యువజన రాజకీయ పాఠశాలకు 503 మంది యువతీ యువకులు హాజరైనారు.

...

జిల్లాల సమావేశాలు

...

కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు సందేశం

...

ఒకసారి	48
2 సార్లు	19
3 సార్లు	8
3 సార్లపైన	13
మొదటిసారిగా హాజరైనవారు	424

అభిరుచులు :

క్రీడ	122
సాంస్కృతిక	102
సాహిత్యం	60

అర్హతల కమిటీ నివేదిక

15 సం॥ లోపువారు	19
15 సం॥ నుండి 21 సం॥ లోపు	15
21 సం॥ నుండి 26 సం॥ లోపు	173
26 సం॥ నుండి 30 సం॥ లోపు	95
31 సం॥ నుండి 38 సం॥ లోపు	41

విద్యార్హతలు —

నిరక్షరాస్యులు	33
ప్రైమరీ	97
సెకండరీ	220
ఇంటర్మీడియట్, పి.యు.సి.	52
డిగ్రీ చదువుతున్నవారు	28
డిగ్రీ పూర్తి చేసినవారు	34

ఒక పరిశీలన

రాజకీయాలు	369
పాఠశాలకు హాజరైన యువ మహిళలు	34
బాలలు	4

పాఠశాల బహుమానాలు

...

గోలాన్ ప్రాంతం నుండి ఇజ్రాయిల్ సేనల ఉపసంహరణ

...

ఉపాధ్యాయుల అమెరికా పర్యటన

...

నాటకరంగ అభివృద్ధి

శ్రీ సాంబశివరావు విజ్ఞప్తి

...

పెద్దాపురంలో బియ్యం ధరలు పెరుగుదల

...

పత్తిపాడు తా॥ కాలో అగ్నిప్రమాదాలు

...

అభివృద్ధినిరోధకుల దుష్ట పన్నాగాలు

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ విమర్శ

...

చిన్న పత్రికల పాత్ర

దీక్షిత్ ప్రసంగం

...

రాచరిక వాసులతో సిక్కిం కాంగ్రెస్ సంఘర్షణ

...

ఏకపక్షంగా సేనల ఉపసంహరణకు చైనా డిమాండ్

...

యువజనుల మహాసభ ముగింపు

...

"న్యాయం" పత్రిక [illegible]

...

స్వయం ప్రతిపత్తి [illegible]

...

మార్చి 1 తేదీ తర్వాత జిల్లా పరిషత్తులలో జరిగిన టీచర్ల బదిలీల రద్దు

...

విద్యుత్ కోతవల్ల జనాభా పెరుగుదల?

...

వేతన సంఘానికి వ్యతిరేకంగా పోరాటం

...

సినిమా టిక్కెట్ల బ్లాక్ మార్కెట్టు

...

విజయవాడ ఆర్.టి.సి. వర్క్‌షాప్స్ కార్మికుల ఆందోళన

...

నెల్లూరు జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో కొత్త కోర్సులు

...

వాల్యుయేషన్ బహిష్కరణ

...

దీక్షా కార్మికుని [illegible]

...

ధరలను అరికట్టకపోతే ప్రత్యక్ష కార్యాచరణ

విజయవాడ, బెల్లంపల్లిలో వందలాది యువజన ప్రదర్శకుల హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 23

రోజురోజుకు పెరుగుతున్న ధరలను అరికట్టడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోనట్లయితే ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించగలమని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ విజయవాడ వీధులలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన వందలాది యువతీ యువకులు ప్రదర్శన జరిపారు.

యు.పి.లో "బీహారు తరహా ఉద్యమం" — జయప్రకాశ్

అలహాబాద్, జూన్ 23

తీవ్ర సాంఘిక, ఆర్థిక మార్పులకోసం ప్రజలు ఆందోళన చేస్తున్నారని, "విప్లవాత్మకమైన, అహింసాత్మకమైన, అర్థవంతమైన" ప్రజా ఆందోళనలోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని భావిస్తున్నానని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

తమిళనాడు ప్రభుత్వంతో ఆర్.టి.సి. ఒప్పందం

ఛాసిస్‌ల సరఫరాకై

హైదరాబాద్, జూన్ 23

కియాంగ్సి రాష్ట్రంలో హింసాకాండ

పెకింగ్‌లో పోస్టర్లు

పెకింగ్, జూన్ 23

చైనాలోని ఆగ్నేయ రాష్ట్రమైన కియాంగ్సిలో హింసాకాండ చెలరేగి రక్తపాతం సంభవించిందని నేడు పెకింగ్‌లో అంటించిన వాల్‌పోస్టర్ల వలన తెలియవచ్చింది.

శ్రీకృష్ణ హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

పంచాయతీ సమితి వ్యవస్థను ...

వ్యతిరేకత

(1వ పేజీ తరువాయి)

దొంగ విల్యేదార్లపై విచారణ సమస్య

బీహారులో 'పాయింధ' విప్లవ విద్యార్థిసంఘం

విద్యార్థులతో ...

జంట నగరాలకు ఆర్థిక సాయం

ఫ్రెంచి వాటర్ గేట్

2737 మందిలో 219 మందికి శిక్షలు

అనంతపురం జిల్లాలో రు. 3 కోట్ల ...

అస్సాంలో వరద బీభత్సం

39 మంది మృతి

11 వనగల బస్సాల దొంగతనం

రైల్వే పొలకులకు ఉత్తర మండల కార్మికుల విజయం

శ్రీ ముఖమంతోరెడ్డి అభినందనలు

ప్రజ్వలనం అనుమతుకు చర్యలు

అవసాంరత స్థితిలో రాధాకృష్ణన్

పటణక్షులిరేచే విరశన దీక్ష

ఎన్నాడి. ఎం. కె. విరసన ప్రదర్శన

అణు పేలుడుపై ఎం. జి. కౌల్ వివరణ

ఇండియన్ ఇన్స్టిట్యూట్ సమావేశంలో

న్యూఢిల్లీ, జూన్ 23

అణుపేలుడు కార్యక్రమం మూలంగా భారతదేశం ఆర్థికాభివృద్ధి పథకాల్లో ఎలాంటి మార్పురాదని, కేవలం శాంతియుత ప్రయోజనాలకే అణుపేలుడు నిర్వహించడం జరిగిందని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్ స్పష్టీకరించారు.

పారిస్‌లో జరిగిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా వివరించారు.

ఇన్స్టిట్యూట్ ప్రెసిడెంట్ అడిగిన మీదట ఆయన పై సమస్యపై స్పష్టీకరించారు.

మే 18 న జరిగిన ప్రేలుడువల్ల ఆ ప్రాంతంలో భవనాలకు కాని, జనాభాకు కాని, గ్రామాలకు కాని ఎలాంటి నష్టం జరగలేదని శ్రీ కౌల్ తెలిపారు.

భారత దేశం జరిపిన ప్రయోగంవల్ల, అణుశక్తి విజ్ఞానం, భూగర్భంలోని ఖనిజ వనరుల వినియోగం వగైరా కార్యక్రమాలకు సంబంధించిన సాంకేతిక పద్ధతులను తెలుసుకోవడం సాధ్యమౌతుందన్నారు.

ఈ ప్రయోగం ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర దేశాలకు అందజేయడానికి కూడా సిద్ధంగా వున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ (నీటిపారుదల శాఖ)

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరుసర్కిల్ – నెల్లూరు

టెండరు నోటీసు

నెం 7/74-75 కాంట్రాక్టు పద్ధతి లంప్సమ్

పేజుపేపర్ టెండర్లు I, II మరియు III తరగతులలో (జి. ఓ. నెం, 3677 పి. డబ్ల్యు. డి. తేదీ 1-7.67 ప్రకారం) రిజిష్టర్డు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండియు మరియు ప్రసిద్ధి గాంచిన కాంట్రాక్టు సంస్థల నుండియు ఈ దిగువ కనపరచిన పనులకు గాను. నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీరు (నీటిపారుదల శాఖ) నెల్లూరు వారిచే తే 16.7.1974 న సాయంకాలం 4 గంటల వరకు టెండర్లు తీసుకొనబడును. అదేరోజున సాయంకాలం గం. 4.30 ని.లకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు ధరావతు సొమ్ము	పనిని పూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5
1.	చిత్తూరుజిల్లా, పుంగనూరు తాలూకాలోని, వెంకటపేటవద్ద గార్గేయ నదిపై వున్న ఆనకట్ట పునరుద్ధరణ (కొరవ పని)	రూ. పై. 41.20	రూ. 4800/-	నాలుగు నెలలు
2.	చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి తాలూకాలోని కోవనూరు గ్రామములోని కోవమంగుంట, వందేర్లు గుంటలను కలిపి క్రొత్త చెరువు నిర్మాణము (కొరవ పని)	41.20	3800/-	నాలుగు నెలలు

1. టెండరు షెడ్యూలుకు గాను దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేదీ 13-7-74. ఆ తేదీకి పైబడి యివ్వబడువంటి దరఖాస్తులు సాధారణముగా అనుమతింపబడవు. డాక్యుమెంట్లు ఖరీదు దరఖాస్తుతోనే చెల్లింపవలెను.

2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ యింజనీరువారి కార్యాలయములో తేది 9-7-74 నుండి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనిచేయు కాలము ఉదయం గం. 10.30 ని. నుండి సాయంకాలం 5 గం॥ వరకు).

3. చీఫ్ ఇంజనీరువారి వద్దగల రు. 50,000/- డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం ఈ పనులకు గాను కనుపరచిన ధరావతులో ½ వంతు మాత్రం చెల్లించిన చాలును.

4. నెల్లూరు సర్కిల్ - సూపరింటెండింగ్ యింజనీరువారు పై పనులకు వచ్చిన టెండరులో గాని లేక మొత్తం టెండర్లుగాని త్రోసిపుచ్చుటకు పూర్తి హక్కులు కలిగి యుందురు.

5. చీఫ్ ఇంజనీరు (చిన్న నీటిపనులు) వారి దగ్గర రూ. 50,000/- డిపాజిట్టు చేసినటువంటి కంట్రాక్టర్ల టెండర్లనుండి 8½% చొప్పునను ఇతర కంట్రాక్టర్ల టెండర్లనుండి 7½% చొప్పునను తరుసరి ధరావత్తు ఎత్తుకొనబడును.

(సం.) పి. వి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్ - నెల్లూరు.

V. I. LENIN'S WORKS

1. On the Foreign policy of the Soviet State 2-10
2. The Development of Capitalism in Russia 3-40
3. On Britain 2-00
4. On the United States of America 3-50
5. On Trade Unions 2-75
6. On the Soviet State Apparatus 2-00
7. Against Dogmatism and Sectarianism in the Working Class movement. 1-60
8. Questions of National Policy and Prolitarian Internationalism. 1-50
9. On the Great October Socialist Revolution 2-00
10. Against Imperialist War 1-70
11. On Workers control and the Nationalisation of the Industry 1-60
12. On Prolitarian Internationalism 3-40
13. Two Tactics of Social Democracy in the Democratic Revolution 0-50
14. The Prolitarian Revolution and Renegade Kautsky 0-40
15. Alliance of the Working Class and the Peasantry 1-75
16. The National Liberation Movement in the East 1-50
17. Report on Peace-Home and Foreign Policy of Republic 1-45
18. The Revolutionary Phrase 0-50
19. On Socialist Economic Organisation 2-00
20. On the Unity of the International Communist Movement 1-75
21. On Soviet Socialist Democracy 0-85
22. On the International Working class and Communist Movement 1-70
23. A Characterisation of Economic Romanticism 0-85

VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA.

VISALAANDHRA BOOK HOUSE,
HYDERABAD.

కంప్రెషర్ తాళంచెవి పడిపోయినది

మూడిది, గిన్నెకొమ్ములు, ఎత్తిరిపడ్డ గోదావరములమీద వెన్నెముకలు కత్తిరించి, తోక చివర పడితెప్పిన తెల్లగా వుంటుంది. ఆచూకి తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

అంబడిపూడి నాగేశ్వరరావు
తెరగంవారివీధి, సూర్యారావుపేట,
విజయవాడ - 2.

ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, విశాలాంధ్ర, మున్నగు పత్రికలలో వరుసగా 25-5-74, 26-5-74, 27-5-74, 27-5-74 తేదీలలో ప్రకటించిన "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య సంవర్ధన శిక్షణ శాల, జగన్నాధపురం, కాకినాడ-2" ప్రకటనకు

సవరణ

పైన ఉదహరించిన ప్రకటనకు, ఒక అక్షరం అదనపు యీ క్రింది విధముగా చదువుకొనవలెను.

"వచ్చిన ఇంటర్వ్యూ చేయబడిన అభ్యర్థులలో సెలక్షను కమిటీ వారు, అర్హతగల ఇరువది (20) మంది, అభ్యర్థులను మాత్రమే శిక్షణ కొరకు ఎన్నుకొందురు."

డి. భైరవమూర్తి
(ప్రిన్సిపాల్ (ఇన్‌చార్జి)
మత్స్య సంవర్ధన శిక్షణ శాల,
కాకినాడ-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ విభాగము

టెండరు నోటిఫికేషను

కాకినాడ ఫారెస్టు డివిజను, రంపచోడవరం, అడ్డతీగల రేంజిలలో గల 1974-75 కలప కూపులలో అటవీశాఖ వారిచే నరకబడియున్న సుమారు 3,700 ఘనపు మీటర్ల కలపను లారీలలో రాజమండ్రి సామిల్లుకు రవాణా చేయుటకు లారీ యజమానుల నుండి 2-7-74 మధ్యాహ్నం 3 గంటల లోపున జిల్లా ఫారెస్టు ఆఫీసరు, లాగింగు డివిజను, రాజమండ్రి వారికి చేరునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వివరములు, మరియు సీల్డు టెండరు ఫారములు జిల్లా అటవీశాఖాధికారి, లాగింగు డివిజను రాజమండ్రి వారి కార్యాలయము నుండిగాని, టెండరు అప్లికేషను, మారేడుమిల్లి ఫారెస్టు రేంజరు గార్ల నుండి గాని ఒక రూపాయి ప్రభుత్వ ఖజానా రసీదు చెల్లించి, వ్యక్తిగతముగా గాని, లిఖిత పూర్వకముగా గాని పొందవచ్చును.

యం. సుల్తాన్ మొహియుద్దీన్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
లాగింగు డివిజను, రాజమండ్రి

చేనేత కార్మికుల కనీస వేతన కమిటీ
మంగళగిరి రాక

మంగళగిరి, జూన్ 23

చేనేతకార్మికుల కనీసవేతనాల నిర్ణాయక కమిటీ యీనెల 15వ తేదీన మంగళగిరి వచ్చింది. ఈ కమిటీలో చైర్మన్ శ్రీ మీరామ్‌భూపాల్ ఐ.ఎ.యస్., (డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ బోర్డు), సెక్రటరీ శ్రీ యస్. ఎ. మూర్తి, (డిప్యూటీ లేబరు కమిషనర్), చేనేతకార్మికుల ప్రతినిధిగా శ్రీ డి. వెంకటేశం, మాస్టర్ వీవర్ల ప్రతినిధులుగా శ్రీ బండారు కనకయ్య వీరందరూ మంగళగిరి వచ్చారు. మంగళగిరి మాస్టర్ వీవర్సు తరపున శ్రీయుతులు ... మంగయ్య, ... కొందరు ... మెమొరాండం యిచ్చారు.

చేనేత కాంగ్రెస్ (ఐ.యన్.టి.యు.సి) తరపున శ్రీ కొండ్రు ఆదిశేషు, చేనేత కార్మిక సంఘం తరపున కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం, ఏరియా చేనేత సంఘం, చేనేత కాంగ్రెస్ తరపున మెమొరాండాలు యిచ్చారు.

చేనేత కార్మిక సంఘం తరపున చేనేత కార్మికులకు కనీస వేతనం నెలకు 250 లకు తగ్గకుండా వుండాలని, ప్రావిడెంట్ ఫండ్ బోనస్ చట్టాలు అమలు జరపాలని, గృహవసతి కల్పించాలని, చేనేతబట్ట ఎగుమతికి మాస్టర్ వీవర్సుకు అవకాశం కల్పించాలని ఈనాడు సొసైటీలకు చేస్తున్న ఆర్థిక సహాయం నూలు, రంగులు సరఫరా మాస్టర్ వీవర్సుకు కూడ కల్పించాలని చేనేతలో ఫ్యాక్టరీ సిస్టం అభివృద్ధికి అధునిక పరికరాలు ప్రవేశపెట్టుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది.

కమిటీ టవున్ మగ్గాల బిల్డింగ్‌లు, డైయింగ్ ఫ్యాక్టరీ పరిశీలించి వెళ్ళింది.

(వి. వి.)

జూపెద బంచరాయి సాగుదార్ల విజయం

ఖమ్మం, జూన్ 20

ఖమ్మం తాలూకా జూపెడ గ్రామంలో వున్న 235 యకరాల బంచరాయి భూమిలో కొంత భాగం హరిజనులు తదితర పేద ప్రజల ఆక్రమణలో వుంది. మిగతా భూమి స్థానిక భూస్వాముల చేతిలో వున్నది. పేద ప్రజలు జరిపిన ఆందోళన ఫలితంగా వీరిలో కొంతమందికి 1970లో పట్టాలు యిచ్చారు కాని. భూమి స్వాధీనం చేయలేదు. ఈ విషయమై జిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ నర్సింరెడ్డి వెంకటపతి 1971 అక్టోబరులో జిల్లాకలెక్టరుకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. స్థానిక బంచరాయి సాగుదార్ల తరపున తాలూకాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ గొనె రామయ్య అనేక తడవలు అధికార్ల వద్దకు తిరిగిన ఫలితంగా, యీ భూమిని సర్వే చేయించి గ్రామ పంచాయితీ కమిటీ ద్వారా 104 గురు పేదప్రజలకు 231 ఎకరాల భూమిని పంపకం చేశారు. ఇదిగాక 5 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలకు కేటాయించారు.

హరిజనులు ఇండ్లు వేసుకునే స్థలంలో ఒక మంచినీటిబావినికూడా త్రవ్వించే ఏర్పాటు చేస్తానని ఖమ్మం తహశీల్‌దారు శ్రీ సత్యనారాయణరావు వాగ్దానంచేశారు

(వి. వి.)

అన్యాక్రాంతాన్ని వెంటనే ప్రభుత్వం ఆపుచెయ్యాలి

(విశాలాంధ్ర విలేకరి)

నర్సాపురం, జూన్ 21

వేములదీవి కంపెనీకి చెందిన వందలాది యకరాల పంజరభూమిని, వేలాది గజాల విలేకసస్థలాన్ని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు జరుపుచున్న అన్యాక్రాంతాల్ని ఆపుచేయాలని, ఈ కంపెనీకి చెందిన మిగులు భూమిని ఎట్టి మినహాయింపులు లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, స్థానికకౌలుదార్లకు, పేదలకు ఉచితంగా వాటిని పంపకం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టరుకు దరఖాస్తులు పెట్టుకున్నారు.

ఈ విషయమై ఈ దిగువ సమాచారం తెలుస్తున్నది.

నర్సాపురం తాలూకా వేములదీవి గ్రామానికి చెందిన 1300 యకరాల ప్రభుత్వ భూమిని 50 సం॥ క్రితం 99 సం॥ లకి కంపెనీ పేరున లీజుకి తీసుకోవడం జరిగింది. ఈ కంపెనీలో మెంబర్లుగావున్న వారు చాలా మంది స్థానికులు కానందున కౌలు దారులకు భూమును యిచ్చి సాగు చేయిస్తున్నారు.

భూపరిమితి చట్టం ప్రకారం ఈ కంపెనీకి 27 యకరాలు మినహాయించి, మిగతా 1773 యకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, కౌలుదార్లకు, నిరుపేదలకు ఉచితంగా పంచవలసివున్నది.

భూ సంస్కరణలను వ్యతిరేకిస్తున్న భూస్వాములు అనేక అక్రమపద్ధతులు అవలంబిస్తున్నట్లుగానే, వేములదీవి కంపెనీలోని భూస్వాములు కూడా 2½ యకరాలచొప్పున యకరం 1కి. రు 4000/-లు మొదలు రు. 8000/- ల వరకు అమ్మకం ప్రారంభించారు.

ఈ అమ్మకము - కొనుగోలు పద్ధతి గవర్నమెంటు రిజిస్ట్రేషన్ ప్రకారం జరగడంలేదు. ఈ కంపెనీకి చెందిన పుస్తకాలలో మెంబర్ల రిజిస్టర్‌లో డబ్బు చెల్లించిన వారి పేర్లు వ్రాయడం, మినిట్సు రిజిష్టర్‌లో 2½ యకరాలు చొప్పున ఆయా ఆసాములకు కేటాయించినట్లు తీర్మానాలు వ్రాయడం లీజు హక్కు ట్రాన్స్‌ఫర్ పేరుతో రు. 1.50, 0.75 లు స్టాంపులపై వ్రాసి ఇవ్వడం మొదలైన అక్రమ పద్ధతులు జరుగుతున్నాయి, నివేశన స్థలాలు కూడా సెంటు 1కి రు. 350 లు మొదలు రు. 400 వరకు ఎకరం రు. 35,000 లు మొదలు రు. 40000/- లు వరకు అమ్మకం జరుగుతోంది. ఇందువలన కౌలుదార్లు నిరుపేదలు నిరాధారులుగా తొలగించబడుతున్నారు.

ఈ భూమిని ఏవిధమైన అన్యాక్రాంతం చేయబడని ఎట్టి నష్టపరిహారం కోరకుండా ప్రభుత్వానికి అవసరమైనప్పుడు తిరిగి ఇచ్చివేయబడుతుందనీ, 99 సంవత్సరాలకు లీజుకు తీసుకొన్న షరతులకు విరుద్ధంగా ఈ లావాదేవీలు జరుపుతున్నారు. భూగరిష్ఠ పరిమితికి మించివున్న కుటుంబ భయజమాని తన భూమిని అన్యాక్రాంతం చేయరాదని, 1010 గజముల స్థలంకన్న విశేషమైన స్థలాలను కూడా అన్యాక్రాంతం చేయరాదని తీర్పు చెప్పినప్పటికి అన్యాక్రాంతం జరుగుతున్నది. అందుచేత ఈ భూముల అన్యాక్రాంతం తక్షణం ప్రభుత్వం కలుగజేసుకొని వేములదీవి కంపెనీ భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టవలసిందిగా ఈ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలి
నూజివీడు సమితి విజ్ఞప్తి

నూజివీడు, జూన్ 20

నూజివీడు పంచాయతీ సమితిలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా, కరువు గ్రాంట్లు మంజూరుచేసి, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించవలసిందిగా కోరుతూ సమితి తీర్మానించింది.

గ్రామాలలో బియ్యం కిలో రు. 2.60లు అమ్ముతున్నందున, గ్రామాలలో చౌక డిపోలు పెట్టి బియ్యం కిలో రు. 1.15 ల చొప్పున, కార్డుపై వారానికి 10 కిలోలు యిప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కుటుంబరావు అధ్యక్షతన సమితి సమావేశం యీనెల 14వ తేదీన జరిగింది.

పచ్చలతాడిపర్రు వ్యవసాయ కార్మికుల సమావేశం

తాడేపల్లి, జూన్ 20

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా, పచ్చలతాడిపర్రు గ్రామ వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం ఈ నెల 18 వ తేదీన శ్రీ చిక్కాపుల్లమ్మ మొత్తం అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వి. కృపానందం ఇటీవల కేరళలో జరిగిన అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత యోగాన్ని గూర్చి, అధిక కూలిరేట్ల కోసం పోరాడవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించారు.

తర్వాత అనంతరం పురుషునికి 5 మానికల ధాన్యం, స్త్రీకి 4 మానికల ధాన్యం కూలీగా యివ్వాలని డిమాండ్ చేశారు. ఈ రేట్లు ప్రకారం కొరకు ఒక కరపత్రం ప్రచురించాలని నిర్ణయిస్తూ తీర్మానంచేశారు.

తదనంతరం ప్రక్క గ్రామం జూపూడిలో కౌలుదార్లపై భూస్వాముల గూండాలదాడిని నిరసిస్తూ తీర్మానం చేయబడింది.

కొత్తగూడెం కమ్యూనిస్టుపార్టీ మహాసభ

కొత్తగూడెం, జూన్ 24

ఖమ్మంజిల్లా కొత్తగూడెం పట్టణకమ్యూనిస్టుసమితి 8వ మహాసభ శేషగిరిభవనంలో యీనెల 16 వ తేదీన జరిగింది.

మహాసభలో జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి శ్రీ భూపతిరావు పాల్గొన్నారు.

మహాసభ ప్రారంభానికి ముందు కారాష్ట్రపార్టీ నాయకులు శ్రీ యం. కొమురయ్య పతాకావిష్కరణ చేశారు.

మహాసభలో ప్రతినిధులు మొత్తం 130 మంది ప్రతినిధులు పాల్గొన్నారు

శ్రీయుతులు షేక్ ఇబ్రాహిం, యం. కొమురయ్య, యం. రాధాకృష్ణారావు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

సభ ప్రారంభానికి ముందు మృతవీరుల పట్ల సంతాప తీర్మానాలు చేయడం జరిగింది.

అనంతరం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. గురుప్రసాదరావు కార్యదర్శి నివేదిక చదివారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చారు

కార్యదర్శి నివేదికపై జరిగిన చర్చలో సుమారు 25 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చలు చాలా సుదీర్ఘంగా జరిగాక, కార్యదర్శి నివేదికను ఏకగ్రీవంగా అంగీకరించటం జరిగింది.

తరువాత 51 మందితో కౌన్సిలును, 13 మందితో కమిటీని ఎన్నుకున్నారు అవసరాన్ని కోఆప్టు చేసుకోడానికి కౌన్సిల్‌కు అధికారం యివ్వబడింది. తిరిగి కార్యదర్శిగా శ్రీ ఎ. గురుప్రసాదరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు ఎం. నారాయణ, ... ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తరువాత కొత్తగూడెంలో పన్ను గ్రేడు కాలేజి, నైట్ కాలేజి ప్రారంభించాలని, రైల్వే క్రాసింగ్‌రోడ్‌పై వేబ్రిడ్జి నిర్మించాలని, రోడ్లు మరమత్తు, కరెంటు, నీరు, సౌకర్యాలు కలిగించాలని, కోటిపైడా ఏరియా కమిటీని ఎత్తివేసి, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో మునిసిపాలిటీని ఏర్పాటుచేయాలని మొదలగు తీర్మానాలు చేయుట జరిగింది.

ఆహ్వానసంఘం అభినందనలతో మహాసభ రాత్రి 11 గంటలకు ముగిసింది

(వి. వి.)

కావలి పట్టణంలో అధిక ధరలు

కావలి, జూన్ 24

కావలి పట్టణంలో అన్నిరకాల జీవితావసర వస్తువుల ధరలు నిరంతరం పెరిగిపోతూ వున్నాయి. వర్తకులు వర్తకం కొన్నిరకాల వస్తువులను ప్రజలు కొనుగోలు చేయవలని ఆపివేస్తూ వున్నారు.

కిలో మొదటిరకం బియ్యం ధర రూ. 2 నుండి 2.10 వరకు విక్రయిస్తూ వున్నారు. నవంబరు, డిసెంబరు నెలల నాటికి కిలో బియ్యం రూ. 3 వరకూ పెరగవచ్చునని వ్యాపారస్తులు తెలియజేస్తూ వున్నారు.

30 వేల జనాభాగల కావలి పట్టణంలో 9 చౌక డిపోలు మాత్రమే వున్నాయి. ఈ డిపోల ద్వారా అరకొరగా సరఫరాచేసే బియ్యం వల్ల పేదప్రజలకు ఏమాత్రం మేలు జరగడంలేదు.

చౌకడిపోలలో విక్రయించే ఒక కేజీ బియ్యానికి కేవలం రెండు పైసలు మాత్రమే లాభం యిస్తూవున్నారని, దీనిలో గుమాస్తా, బ్యాంకు కమీషన్ యితర ఖర్చులు పోవలసి వుండగా, అందుచేత చౌకడిపోలలో బియ్యం అమ్మకం తమకు గిట్టుబాటుగా వుండటం లేదని చౌకడిపోదార్లు గోలచేస్తూ వున్నారు. కోటా తీసుకోనట్లైతే లైసెన్సు రద్దు చేస్తామని అధికారులు బెదిరిస్తూ వున్నారని, దీంతో బ్లాక్‌మార్కెట్ చేయడానికి ప్రభుత్వాధికారులే కారణం అని డీలర్లు అంటూవున్నారు.

కావలి తాలూకాలో 2500 టన్నుల బియ్యం ప్రొక్యూర్ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకొని యిప్పటికి కేవలం 600 టన్నులు మాత్రమే సేకరించారు.

లెవీ యివ్వనివారిపై కేసులు పెడతామని అధికారులు చెప్పుతున్నారు.

కావలి పట్టణంలో తగినన్ని చౌకడిపోలు పెట్టి తమకు సరిపడా బియ్యం సరఫరా చేయాలని పేద, మధ్యతరగతి ప్రజలు కోరుతూ వున్నారు.

కోయ రైతుల ఎడ్లు భూస్వాములకు దత్తం
భద్రాచలం డివిజన్‌లో మార్క్సిస్టుపార్టీ దుష్టచర్యలు

భద్రాచలం, జూన్ 20

మార్క్సిస్టుపార్టీ అధ్యక్ష్యంలో వస్తున్న భద్రాచలం సమితి ప్రాంతంలో కోయ రైతులకు మంజూరు అయిన రవాణాయుత ఎడ్లజతలను స్థానిక మార్క్సిస్టుపార్టీ నాయకులు దొంగసంతకాలతో కాజేసి తీసుకొని, ఆ ఎడ్లను భూస్వాములకు అందచేస్తున్నారు

ఈ ప్రాంతంలో అనేకమందికోయ రైతులు తమకు వచ్చే ఎడ్లను గురించి, వాటి వాటాలగురించి అంతగా పట్టించుకోని కారణంగా సమితి అధికార్లను నుండి చేసుకుని మార్క్సిస్టుపార్టీ యీ తతంగం సాగిస్తున్నది.

ఇప్పటికైనా ఎడ్ల కుంభకోణంపై అధికార్లు ప్రత్యేక విచారణద్వారా విచారణ జరిపించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

భీమవరంలో లారీ ప్రమాదం

భీమవరం, జూన్ 20

భీమవరానికి 5 మైళ్ళ దూరంలో వున్న ... గ్రామానికి చెందిన యీనెల 17వ తేదీన సింహాద్రి సత్యనారాయణ (40 సంవత్సరాలు) భీమవరం వచ్చి పనులు చూసుకుని తిరిగి సాయంత్రం ఆరున్నర గంటలకు సైకిలుపై యింటికి వెళుతుండగా ఎదురుగా వచ్చిన లారీ (ఎ. పి. డబ్ల్యు 8610) తోడు లారీ ఢీకొంది. సత్యనారాయణ సైకిలు పూర్తిగా విరిగిపోయింది. ప్రమాదస్థితిలో వున్న సత్యనారాయణను ఏలూరు హాస్పిటల్‌కు పంపించినారు.

(వి. వి.)

"యువభారత్" అనే విద్యార్థిసంఘ ఏర్పాటు

అహమ్మదాబాద్, జూన్ 18

"యువభారత్" అనే క్రొత్త విద్యార్థి సంఘం నేడిక్కడ ఏర్పాటయింది.

నవ్ నిర్మాణ్ యువజన సమితి మాజీ కార్యదర్శి పురుషోత్తమ ముకేష్ పటేల్, అశోక్ విద్యార్థులు యీ సంఘను ఏర్పాటు చేశారు.



ఏటేటా నీటి మట్టం తగ్గిపోతోంది!

బావి లోపలికి పంపును దింప వచ్చు; వీల్లేదు; ఎందుకంటే—
● గాలి లోని తేమ, ఎండ, వాన, చెట్లు చేమలు, పురుగులు, జంతువుల వల్ల అది చెడిపోతుంది. ● దీనివల్ల ఎంతో ఇబ్బంది కలుగుతుంది. పంపు జీవిత కాలం తగ్గిపోతుంది. ● నీటిమట్టం పైకి, క్రిందికి పోయిన వ్వుడల్లా పంపును పైకి, క్రిందికి మారుస్తూ ఉండాలి. లోతు బావుల నుండి నీళ్ళ తోడ టానికి సరైన పంపును చూసి తెచ్చుకోటమే ఈ సమస్యకు పరిష్కారం. ఈ విశేష లక్షణాలు గల వాస్ప్ ఎజెక్టో జెట్ పంపు పెట్టుకోండి; ● బావి నుండి 90 మీటర్ల దూరంలో, వీలుగా సురక్షితంగా ఉండే చోట, నేలమీద స్థాపించవచ్చు. ● 55 మీ. లోతునుండి తోడి, నేల మట్టం నుండి 36 మీ. ఎత్తువరకు, బావి లోపల కదిలే భాగాలు ఏవీ లేకుండానే, నీటిని పంప గలదు;
● త్రవ్వడు బావులు గొట్టపు బావులు లోతుపుడు బావుల నిమిత్తం పెట్టుకోవచ్చు. ఇబ్బంది లేకుండా, అన్ని కాలాల్లో, చల్లటి మంచి నీరు పుష్కలంగా పొందే ఏర్పాటు చేసుకోండి.

Wasp®

వాస్ప్—ఏ పనికైనా సరే పనికొచ్చే పంపులు
(ఇంతకు ముందు "మాయర్స్")
వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై. లి.



పోస్టుబాక్సు నెం. 1514,
7-2-200/1 మహంకాళి రోడ్,
సికిం. దాబాద్ 500003. ఆం. ప్ర.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనులశాఖ/రహదారులు-భవనములు
చిట్ టెండరు నోటీసు

నెంబరు 5/74-75 డి. 4-6-74

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలు వేసిన టెండర్లు, యల్. యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సూచింపబడిన క్లాసుల క్రింద, ప్రజాపనులశాఖ "రహదారులు - భవనములు" లలో నమోదు అయిన కాంట్రాక్టర్ల నుండి, సూపరింటెండింగ్ యింజనీరు, ప్రజాపనులశాఖ "రహదారులు భవనములు" ఏలూరు సర్కిలు - ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు ది 20-7-74 నేది భారత కాలమాన ప్రకారము మధ్యాహ్నం గం. 3.30 నిమిషముల వరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం 3.40 ని॥లకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టర్లు టెండరు షెడ్యూలుకొరకు పెట్టుకొనే దరఖాస్తుతో, వారియొక్క నమోదు పత్రమును అతిసర్టి దాఖలు చేయవలయును

ప్రథమ ధరావత్తు సొమ్ము EARNEST MONEY DEPOSIT లేని టెండర్లు తిరస్కరించబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	ఎగ్జిక్యూటివ్ యింజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము: చలాను లేక డి. డి. రూపంలో 1½%	ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపము 1%	పూర్తిచేయవలసిన గడువు	కాంట్రాక్టర్ల క్లాసు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
1	నర్సాపురం-జుట్టాయిగూడెంకి మీ 1/4+63 నుండి 7.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	ఏలూరు	రూ 65.00	రూ 2,650/-	రూ 1,650/-	12 నెలలు	1 నుండి III వరకు
2	ఏలూరు - వెంకటేశ్వరి వాలెం రోడ్డు కి మీ 5, 6, 8 లలో ప్రత్యేకమరామత్తులు చేయుట	డిటో	డిటో	1,700/-	1,200/-	డిటో	డిటో
3	పోలవరం ద్రాడిరోడ్డు కి మీ 0.00 నుండి 2.693 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	డిటో	డిటో	1,800/-	1,200/-	డిటో	డిటో
4.	చింతలపూడి, కామవరపుకోట రోడ్డు కి. మీ 2.00 నుండి 4.40 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	డిటో	డిటో	1,250/-	850/	డిటో	డిటో
5	—డిటో— డిటో కి. మీ 0.40 నుండి 23.921 వరకు మరామత్తులు చేయుట	డిటో	డిటో	1,200/-	800/	డిటో	డిటో
6	నకరికల్లు గురజాల రోడ్డు కి మీ 41.00 నుండి 44.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట	నర్సరావుపేట	డిటో	3,000/-	2,000/-	డిటో	డిటో
7	బాపట్ల పెదనందిపాడు రోడ్డు కి. మీ 25.00 నుండి 29.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట (కాలువలా పని)	గుంటూరు	డిటో	1,700/-	1,100/-	డిటో	డిటో
	గు. యస్. ఐ. హెచ్ పథకము క్రింద 60 యస్. ఆర్. టి. గృహములు నిర్మించుట (ప్రస్తుతమున్నగృహములపై రెండవ అంతస్తుల నిర్మించుట.	గుంటూరు	105.00	2,940/-	1,960/-	డిటో	డిటో

టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు సూపరింటెండింగ్ యింజనీరు ప్రజాపనులశాఖ "రహదారులు - భవనములు" ఏలూరు సర్కిలు - ఏలూరు వారికి ది 16-7-74 వ తేదీ సాయంత్రం 5 గంటల నాటికి చేరునట్లు పంపవలయును. సదరు దరఖాస్తులతోపాటుగా పైన తెలియపర్చబడిన టెండరు షెడ్యూలు ఖరీదు ... పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. ALL OTHER REMITTANCES TO THE CREDIT OF EXECUTIVE ENGINEER వారి ఎకౌంటుకు చెల్లించి ... పొందిన చలాను అతిసర్టి పంపవలయును.

టెండరు షెడ్యూలు ఖరీదుగా DEMAND DRAFTS స్వీకరించబడవు

టెండరు షెడ్యూళ్ళు ది. 17-7-74 నుండి ది 20-7-74 వ తేదీ వరకు కార్యాలయము పనిచేయు దినములలో సాయంత్రం గం. 5.00 వరకు యివ్వబడును.

ముఖ్యగమనిక:- టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకొనవలయును.

(సం.) యస్. యస్. శాస్త్రి
సూపరింటెండింగు యింజనీరు,
ఏలూరు, ది. 4-6-74.



తడయన్ను లేతదైనప్పుడు పాదరక్షలు మెత్తగా ఉండాలి బాల బాలికల కొరకు ప్రత్యేకంగా బహుశ్రద్ధతో తయారు చేయబడిన బాటా చర్మపుకోళ్ళు పాదాలు పదుకొనటానికి, పెరగటానికి బాగా ఇస్తాయి. బడికి వెళ్ళేందుకు క్లాసులో లేక బారిలోను ధరించేందుకు ఉత్తమమైనవి.

Bata



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No.1138/57.